విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

JBN NEWS 24/7

MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి



బుధవారం 30 జూలై 2025

# కౌలురైతులకు సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలి

శింగనమల, జూలై 29 (అనంత ప్రభ)
డి.చిన్నప్పయాదవ్ జిల్లారైతుసంఘము అద్యక్షులు
కౌలురైతుసంఘము రాష్టసమితి పిలుపుమేరకు
శింగనమల మండలము,కోరివిపల్లి,సలకంచెరువు,శింగనమల సచివాలయ అధికారులకు కౌలురైతుల సమస్యలపై వినతిపత్రము ఇవ్వడముజరిగింది.

ఈ సంధర్బంగా జిల్లారైతుసంఘముఅద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నది. కౌలురైతులకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టడం లేదు. కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన పంట రుణాలు, పంటల భీమా పథకం వర్తింప చేయడంలేదు. ఈ పంట నమోదు కూడా జరిగే అవకాశం లేదు. భవిష్యత్తులో ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని గ్యారెంటీ లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకోవడానికి వెసులుబాటు ఉండదు. ప్రకృతి విపత్తులవల్ల పంటలు నష్టపోయినప్పుడు అందించే ఇన్పుట్ సబ్సిడీ, పంటల పరిహారం కూడా కౌలురైతుల అందుకుండా పోతున్నది కాబట్టి పై అంశాలను పరిశీలించినప్పుడు తక్షణమే కౌలు రైతులను ఆదుకోవడానికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ఈ క్రింద తెలియపరచిన చర్యలు చేపట్టాలని మీ ద్వారా ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుచున్నాము.

తీసుకోవలసిన చర్యలుకౌలు రైతుల రక్షణ-సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి.

గ్రామసభల్లోనే నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు వస్తే వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి చుట్టుపక్కల రైతులను కూడా విచారించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి.. దేవాదాయ, ధర్మాదాయ మరియు వక్ఫ్ భూములు, వివిధ ట్రస్ట్ భూములను సాగు చేసుకుంటున్న, వారికి కౌలు అగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలి.

గుర్తింపు కార్డులు పొందిన ప్రతి కౌలు రైతుకు భూయజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న భూమి యెక్క దామాషా బట్టి "స్కేల్ ఆఫ్ ఫైనాన్స్



ప్రకారం" రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను దృష్టిలో పెట్టుకుని రూ॥ 2 లక్షల వరకు హామీ లేని పంట రుణాలను అందించాలి.

05) గుర్తింపు కార్డులు పొందిన భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప జేసి రూ॥ 20వేలు పెట్టుబడి సాయం తక్షణమే అందించాలి.

06) ఇ-పంట నమోదు కార్యక్రమంలో గుర్తింపు కార్డులు ఉన్నా లేకపోయినా క్షేత్ర-స్థాయిలో పరిశీలించి సాగులో ఉన్న వారి పంటలను నమోదు చేయాలి.

07) కౌలు రైతులు పండిస్తున్న అన్ని పంటలకు ఉచిత పంటల బీమా పథకం వర్తింప చేయాలి. ప్రకృతి విపత్తులు సంభవించి పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం కౌలు రైతులకే అందించాలి

08) ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కౌలురైతులు తమ పంటలను అమ్ముకోవటానికి గుర్తింపు కార్డులు లేదా సాగు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి.

09) ప్రతి ఏటా పెరుగుతున్న కౌలు రేట్లు నియంత్రించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కౌలును పంట రూపంలో చెల్లించాలి. అది కూడా పంట పండిన తర్వాతే చెల్లించే విధంగా నిబందనలతో కూడిన చట్టం తీసుకురావాలి.

10) దురదృష్టవశాత్తు ఆత్మహత్యలకు పాల్పడిన కౌలురైతుల కుటుంబాలకు సులభంగా (ఎటువంటి సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా) పంచనామాను పరిగణలో తీసుకొని వారంరోజుల్లో ప్రతి కుటుంబానికి రూ॥ 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని జిల్లారైతు ,కౌలు రైతుసంఘముతరపున డిమాండ్ చేస్తున్నాము.

# వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్ర సందర్శనలో జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారులు



గుంతకల్లు, జూలై 29 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజవర్గం నందు పామిడి మండలం గజరంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ ను మంగళవారం జిల్లా పరిశ్రమల కేంద్ర శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాల సద్వినియోగం, మహిళల శిక్షణ కార్యక్రమాలపై వారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం మారుమూల పల్లెల గ్రామాలల మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గుంతకల్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పి.జె.ఆర్. సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక అభివృద్ధి కి చేయ-ూతనందించాలన్న దృధ సంకల్పంతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశామన్నారు . ప్రస్తుతం 1,000 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. నాలుగు వెల మంది మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చి ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు స్టైఫండ్ ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమలో వర్క్ చేసే హిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ, శిక్షణ ఇప్పిస్తున్న వారికి అందరికీ భోజన వసతులు కూడా ఏర్పాటు చేస్తామని అధికారులకు తెలిపారు.

పశ్చిమ రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్యకు స్థిర పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిశీలనలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సి. శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ కె. రాజశేఖర్ రెడ్డి, ఐపీవో భువనేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. పరిశ్రమలోని మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాల పనితీరును వారు పరిశీలించారు. స్థానిక మహిళలు పరిశ్రమలో పనిచేస్తూ తమ కుటుంబాలను ఆదుకుంటున్న తీరును అధికారులు అభినందించారు. ప్రాంతీయ అభివృద్ధికి వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ ఒక దృఢమైన ఉదాహరణగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

# వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హాస్టళ్ళు (వసతి గృహాలు) సందర్శన

- పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు చెల్లించండి
- హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- వైయస్సార్ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి



కూడేరు జూలై 29 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండల కేంద్రంలోని మంగళవారం రోజున ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యార్థి భాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నవీన్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు దేవేంద్ర విద్యార్థి విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు సుధీర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది . కూటం ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి స్కూల్ బ్యాగులు మూడు నెలలు కూడా కాకుండానే చినిగిపోయిన దుస్థితి అని గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చినటువంటి స్కూల్ బ్యాగ్ నాణ్యంగా ఉన్నాయని విద్యార్థులే చెప్పారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు . చాలా హాస్టల్లో విద్యార్థులకు సరిపడ గదులు లేక ఒక్కొక్క రూమ్ లో 20 30 మంది విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఈ జిల్లాలో నెలకొందన్నారు. ధరలేమో ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్నాయి కానీ విద్యార్థులకు ఇస్తున్న కాస్ఫోటిక్ ఛార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మెనూ ఏమో పెంచింది కానీ వాళ్లకు ఇస్తున్న మెస్ ఛార్జీలు పాత పద్ధతుల్లోనే ఇస్తే విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు నాణ్యమైన ఆహారాన్ని అందించలేరని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు.. జిల్లా విద్యాశాఖ అధికారులు వారంలో ఒకరోజు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన చేసి బస చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా విద్యార్థులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ బాగా%శీ% అధ్యక్షుడు ధనుంజయ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ నాయకులు వినోద్, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# తాడిపత్రి 33వ వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం





రాష్ట్ర అభివృద్ధితోపాటు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ విజయకుమార్ సూచించారు. శా-సనసభ్యులు జె.సి.అష్మిత్ రెడ్డి మరియు తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జె. సి.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు స్థానిక నందలపాడు లోని సన్యాసి మఠం 33వ వార్డులో ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ, ప్రతి ఒక్కరితో తల్లికి వందనం మరియు గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ, పెన్షన్లు అందినాయ అంటూ, అలాగే వార్డులో ఏమన్నా డ్రైనేజీ సమస్య ఉందా, మంచి నీళ్లు బాగా వస్తున్నాయా, చెత్త బండి ప్రతి రోజు వస్తుందా అంటూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వార్డ్ లో పర్యటించడం జరిగినది

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయకుమార్, గూడా రంగనాథ్ రెడ్డి, పావురాల శీనా,చిట్టి బాబు, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, మధు, పుల్లయ్య, సూరి, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది

# కౌలురైతులకు సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయండి,నీళ్లు పాల రామకృష్ణ

ఆత్మకూరు, జూలై 29 (అనంత ప్రభ)
కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కౌలురైతుసంఘము రాష్టసమితి పిలుపుమే-రకు ఆత్మకూరు మండలము, సచివాలయం 1సనపసచివాలయ 2 పంపనూరు 3 అధికారులకు కౌలురైతుల సమస్యలపై వినతిపత్రము ఇవ్వడముజరిగింది.ఈ సంధర్బంగా కౌలురైతుసంఘము జిల్లా ప్రధాన కార్యదర్శ
మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నది. కౌలురైతులకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టడం లేదు. కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన పంట రుణాలు, పంటల భీమా పథకం వర్తింప చేయడంలేదు. ఈ పంట నమోదు కూడా జరిగే అవకాశం లేదు.భవిష్యత్తులో ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని గ్యారెంటీ లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకోవడానికి వెసులుబాటు ఉండదు. ప్రకృతి విపత్తులవల్ల పంటలు నష్టపోయినప్పుడు అందించే ఇన్పుట్ సబ్సిడీ, పంటల పరిహారం కూడా కౌలురైతుల అందుకుండా పోతున్నది కాబట్టి పై అంశాలను పరిశీలించినప్పుడు తక్షణమే కౌలు రైతులను ఆదుకోవడానికి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ఈ క్రింద తెలియపరచిన చర్యలు చేపట్టాలని మీ ద్వారా ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు 01) కౌలు రైతుల రక్షణ-సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి.02) గ్రామసభల్లోనే నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు వస్తే వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి చుట్టుపక్కల రైతులను కూడా విచారించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి..03) దేవాదాయ, ధర్మాదాయ మరియు వక్ఫ్ భూములు, వివిధ ట్రస్ట్ భూములను సాగు చేసుకుంటున్న, వారికి కౌలు అగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలి.04) గుర్తింపు కార్డులు పొందిన ప్రతి కౌలు రైతుకు భూయజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న భూమి యెక్క దామాషా బట్టి "స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం" రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను దృష్టిలో పెట్టుకుని రూ॥ 2 లక్షల వరకు హామీ లేని పంట రుణాలను అందించాలి.

05) గుర్తింపు కార్డులు పొందిన భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ



పథకాన్ని వర్తింప జేసి రూ॥ 20వేలు పెట్టుబడి సాయం తక్షణమే అందించాలి.06) ఇ-పంట నమోదు కార్యక్రమంలో గుర్తింపు కార్డులు ఉన్నా లేకపోయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగులో ఉన్న వారి పంటలను నమోదు చేయాలి.07) కౌలు రైతులు పండిస్తున్న అన్ని పంటలకు ఉచిత పంటల బీమా పథకం వర్తింప చేయాలి. ప్రకృతి విపత్తులు సంభవించి పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం కౌలు రైతులకే అందించాలి.08) ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కౌలురైతులు తమ పంటలను అమ్ముకోవటానికి గుర్తింపు కార్డులు లేదా సాగు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి.09) ప్రతి ఏటా పెరుగుతున్న కౌలు రేట్లు నియంత్రించేందుకు ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కౌలును పంట రూపంలో చెల్లించాలి. అది కూడా పంట పండిన తర్వాతే చెల్లించే విధంగా నిబందనలతో కూడిన చట్టం తీసుకురావాలి.10) దురదృష్టవశాత్తు ఆత్మహత్యలకు పాల్పడిన కౌలురైతుల కుటుంబాలకు సులభంగా (ఎటువంటి సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా) పంచనామాను పరిగణలో తీసుకొని వారంరోజుల్లో ప్రతి కుటుంబానికి రూ॥ 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని జిల్లారైతు ,కౌలు రైతుసంఘముతరపున డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమములో కౌలురైతుసంఘము కృష్ణమూర్తి ,ముత్యాలప్ప ,శివ , నాగేంద్ర, నాగరాజు, ఈశ్వరయ్య, తదితరులు
పాల్గొన్నారు.

# బత్తలపల్లిలో బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్ష పర్యటనకు కార్యకర్తలు సన్నద్ధం

బత్తలపల్లి, జూలై 29 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పి.వి.ఎన్. మాధవ్ ఈ నెల ముప్పై ఒకటి వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాకు తొలిసారి పర్యటించనున్న సందర్భంగా, ఈ పర్యటనను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో బీజేపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, మంగళవారం, బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక విశేష ప్రణాళికా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పి.వి.ఎన్. మాధవ్ జిల్లాపర్యటనను పురస్కరించుకుని నిర్వహించాల్సిన స్వాగత కార్యక్రమాలు, ర్యాలీలు, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయ అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ, పి.వి.ఎన్. మాధవ్ రాష్ట్రానికి



నాయకత్వం వహించనున్న తొలి పర్యటన ఇది. ఈ సందర్భంగా మన జిల్లా నుండి పార్టీ శక్తిని, నియమిత శైలిని, క్రమశిక్షణను వారు ప్రత్యక్షంగా చూడగలుగుతారు. ప్రతి కార్యకర్త తగిన బాధ్యతతో వ్యవహరించి, కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ముందుండాలి, అని అన్నారు. అలాగే, పార్టీ బలోపేతానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, ప్రజలతో బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ పర్యటన మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షుడు భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, మల్లికార్జున, తాతయ్య, సురేంద్ర నాయుడు, రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అంబా భవానీ దేవి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు



యాడికి, జూలై 29 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని చిన్న వేపమాను వీధి సమీపంలో గల శ్రీ అంబా భవానీ దేవి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను స్వకుల సాలీయ వంశస్థుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారికి వేకువ జాముననే గణపతి పూజ, పుణ్యహవాచనం, కలశ పూజ, అమ్మవారి మూల విగ్రహముల సంప్రోక్షణ, అభిషేకం మొదలైన ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఇతర ప్రాంతాలలో స్థిరపడిన మరియు గ్రామంలోని స్వకుల సాలీయ వంశస్తులతో పాటు పుర ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు

## తూట్రాలపల్లి గ్రామములో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమము



యాడికి, జూలై 29 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని తూట్రాలపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాలతో యాడికి వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు మంగళవారం బాబు ష్యూరిటీ%–%మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ద్వారా మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమములో వైసీపీ నాయకులు ముత్యాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, నాగరాజు, రామాంజనేయులు, గుర్రప్ప , రామచంద్రరెడ్డి, నగేష్, చిన్న రామన్న, పెద్ద రామన్న, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భైరవునికి ప్రత్యేక పూజలు



యాడికి, జూలై 29 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కొండపై వెలసిన భైరవునికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న నాగుల చవితి పర్వదినం మరుసటి రోజు మండల కేంద్రంలోని శ్రీ విజయాంబిక సమేత భైరవలింగేశ్వర స్వామి కొండపైన వెలసిన భైరవునికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవుడు శివుడి రూపం మరియు శక్తి స్వరూపుడుగా భావిస్తూ నాగుల చవితి సందర్భంగా భైరవుడ్ని పూజించడం వల్ల కోరికలు నెరవేరుతాయని భయాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. మంగళవారం భక్తులు కొండపైకి వెళ్లి భైరవుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న టిడిపి నాయకులు



యాడికి, జూలై 29 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కాలనీ నందు మంగళవారం తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ ఆధ్వర్యంలో 83, 84, 85 బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రంగస్వామి, కూనా వెంకటస్వామి, నంద్యాల రామాంజనేయులు, వంకం నాగరాజు, బాలం శీనా, దాసరి తిరుమలేష్(తిరు), సానే మోహన్, మాదన గంగాధర్, సింహాల వీరాంజనేయులు, సింహాల నాగరాజు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మరుట్ల-2 జడ్పీహెచ్ఎస్ స్కూల్ సందర్భంగా మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ




కూడేరు, జూలై 29 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని మరుట్ల-2 గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి-2 మంగళవారం రోజున పాఠశాల సందర్శించారు. విద్య కమిషనర్ ఆదేశాల మేరకు గత సంవత్సరం 10 వ తరగతి ఫలితాలలో తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆదేశించడం అయినది. అందులో భాగంగా మండల విద్యాధికారి సాయి కృష్ణ మరుట్ల రెండవ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు మరియు పదవ తరగతి విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మన పాఠశాలను ఉన్నత స్థానంలో ఉంచాలని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సూచించడం అయినది. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ పాఠశాల సిబ్బంది మరియు సిఆర్పి శివప్రసాద్ పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పై ముందస్తు అవగాహన కార్యక్రమం



ఆత్మకూరు, జూలై 29 (అనంత ప్రభ)
కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం రోజున అనంతపురం మలేరియా సబ్ యూనిట్ పరిధి లో గల హెల్త్ అసిస్టెంట్ లకు జాతీయ కీటక జనిత వ్యాధుల మీద ఒక రోజు శిక్షణా శిబిరం ను అనంతపురం సబ్ యూనిట్ అధికారుల ఆధ్వర్యం లో నిర్వహించారు.
ఈ సందర్భంగా రానున్న రోజుల్లో వర్షాలు పడినప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులు అయినటువంటి డెంగ్యూ ,మలేరియా,మరియు ఇతర విష జ్వరాల వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ముందస్తు గా చేపట్ట వలసిన ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాల మీద సబ్ యూనిట్ అధికారులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామాల లోని వీధుల్లో నీటి నిల్వ లు ఏర్పడినప్పుడు మరియు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లు వున్నప్పుడు నీటి నిల్వ ల మీద దోమలు గుడ్లు పెట్టీ వృద్ధి చెంది ఆ దోమల వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నీటి నిల్వ ల పై తీసుకోవాల్సిన చర్యలు మరియు దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ సీనియర్ అధికారులు మద్దయ్య , మున్నాఫ్ మరియు సబ్ యూనిట్ సూపర్ వైజర్ లు శ్రీధర్ మూర్తి, నూర్ భాష, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## దళిత కాలనీలో ప్రభుత్వ స్థలం అగ్రవర్ణ కులాల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి :చిందనూరు నాగరాజు



బొమ్మణహల్, జూలై 29 (అనంత ప్రభ)
బొమ్మణహల్ మండలం నేమకల్లు గ్రామములో దళిత వార్డులో ప్రభుత్వ భూమిని కబ్జాచేస్తున్న కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి,నియోజకవర్గ అధ్యక్షుడు చిందనూరు నాగరాజు డిమాండ్ చేసాడు.మంగళవారం స్థానిక దళిత ప్రజలు తమ సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆయన కోరారు.అంతకుముందు దళిత కాలనీ వాస ప్రజలు ఆయనను ఎంతో ఆప్యాయంగా తప్పెట్లతో ఘనంగా స్వాగతం పలికి శాలువలతో సన్మానించి స్థలం సమస్యను తెలియజేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మీడియాతో మాట్లాడారు.గత కొన్నేళ్ల క్రితం నుండి దళిత వార్డులో 5 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకుంటు వస్తున్నారు.అయితే రాజకీయ నాయకుల సహకారంతో అగ్రవర్ణ కులాలు ప్రస్తుతం ఆస్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నారన్నారు.వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆ 5 సెంట్ల స్థలాన్ని అంబెద్కర్ విగ్రహం,కమిటీ హాలుకు కేటాయించాలని డిమాండ్ చేసాడు.లేనిపక్షయం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఆ స్థలాన్ని అంవేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేలా చూస్తానని దళిత ప్రజలకు హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఐదు సెంట్ల స్థలాన్ని తాము కాపాడుకుంటూ వస్తుంటే ప్రస్తుతం అగ్రవర్ణ కులాలు కబ్జా చేయడం దుర్మార్గమన్నారు. తామేమి తమ ఇంటి కోసం తాపత్రయం పడటం లేదన్నారు దళిత కాలనీ ప్రజల కోసం అంబేద్కర్ విగ్రహం కమిటీ హాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకులు తమకు న్యాయం చేయలేదని చిందనూరు నాగరాజుతో వారి ఆవేదనను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాయదుర్గం అధ్యక్షుడు జయచంద్ర,కృష్ణా, తమ్మేపల్లి రాజు గంగాధర ప్రభాకర గొల్ల నాగరాజు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ బి ఎన్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల కోసం గంజాయి మరియు మత్తుపదార్థాల గురించి అవగాహన కార్యక్రమం





అనంతపురం, జూలై 29 (అనంత ప్రభ)
అనంతపురం ఈగల్ సెల్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని ఎస్ ఎస్ బి ఎన్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల కోసం గంజాయి మరియు మత్తుపదార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, న్యాయపరమైన శిక్షలు మరియు యువతపై పడే ప్రభావాల గురించి వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించబడింది.
"డ్రగ్స్ ఒద్దు బ్రో" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాటేందుకు చర్యలు తీసుకున్నాం. మత్తుపదార్థాల నుండి యువతను దూరంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చాం.
ఈ సందర్భంగా విద్యార్థులకు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించిన వివరాలు కూడా ఇవ్వబడినాయి, ఎవరైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఇవ్వాలనుకున్నా ఈ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేయబడింది.

## నేడే వైసిపి విస్తృత స్థాయి సమావేశానికి హాజరవుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




ఆత్మకూరు, జూలై 29 (అనంత ప్రభ)
రాష్ట్ర వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ టీవీ టవర్ మెయిన్ రోడ్డు నందు 30-7-2025 బుధవారం ఉదయం 9 గంటలకు "బాబు షూరిటీ-మోసం గ్యారంటీ" పై విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి వైసిపి కుటుంబ సభ్యులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి అనుబంధ సంఘం నాయకులు, వైసిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రాప్తాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

## సేవలందించిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం





యాడికి, జూలై 29 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామ సచివాలయంలో సుమారు ఆరు సంవత్సరాలు పనిచేసి ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీపై వేరే సచివాలయాలకు వెళుతున్న సందర్భంగా ప్రజలకు సేవలందించిన సచివాలయ సిబ్బందికి గ్రామ సర్పంచ్ తలారి అరుణ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ శాలువ పూలమాలలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తలారి అరుణ మాట్లాడుతూ దాదాపు ఆరు సంవత్సరములు మా గ్రామ సచివాలయంలో పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించారని వారి సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలోకి వెళ్లాలని కోరుకున్నారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్యోగులకు బదిలీలు తప్పవని ఈ ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నా తోటి సిబ్బంది ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని, బదిలీపై వెళ్తున్న ప్రాంతాల్లో కూడా ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలను మరింత పొందాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ మా విధి నిర్వహణలో మాకు సహాయ సహకారాలు అందించిన అధికారులకు, నాయకులకు, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తలారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డు అందుకున్న మండల సర్పంచ్ మోనాలీసా



అనంతపురం, జూలై 29 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం వజ్రకరూరు గ్రామం మేజర్ సర్పంచ్ శ్రీమతి మోనాలిసా గారు ఢిల్లీలో జరిగిన షి రిప్రజెంటేషన్-2025 శిక్షణలో భాగంగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు వచ్చిన సందర్భంగా మండల సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా , పూలమాల, మెమెంటో తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు దేవి, ఇంచార్జ్ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు మల్లెల జగదీష్, సర్పంచులు నంచర్ల ఇందిరమ్మ, కమలమ్మ, లక్ష్మయ్య, సురేంద్ర, ఎంపీటీసీ సభ్యులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో కళాశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన




అనంతపురం, జూలై 29 (అనంత ప్రభ)
ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై జనార్ధన్ నాయుడు
సైబర్ నేరాలు, మహిళల సంరక్షణ, డ్రగ్స్ ,మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ఎస్సై చైతన్యం చేశారు
విద్యార్థులు హ్యాండ్ రైడ్ ఫోన్లకు ఆకర్షితులై, ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలిపారు.
మొబైల్ ఫోన్లో అనేక రకమైన యాప్లను డౌన్లోడ్ చేయడం వల్ల మనకు సంబంధించిన పూర్తి డేటా సైబర్ నేరగాళ్లకు చిక్కుతుందని ఈ విషయంపై జాగ్రత్త వహించాలని తెలిపారు.
గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు.
బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ఎడల వెంటనే పోలీస్ వారికి సమాచారం తెలియచేయాలని కోరారు. శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు

## నేడు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవము



ఆత్మకూరు, జూలై 29 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునవారు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 30-07-2025 తేదీన శ్రావణమాస శుద్ధ షష్ఠి బుధవారం పురస్కరించుకుని ఉదయం 10:00 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహోత్సవం నిర్వహించబడును . అలాగే ఉదయం 10:00 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించబడును .
పాలాభిషేకం టికెట్ -100 -00 ,
కల్యాణోత్సవం టికెట్ -600-00 .
సమయానికి ముందే సేవాటికెట్లు పొందవలెనని కోరుచున్నాము . భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్య నిర్వాహన అధికారి బి.బాబు తెలియజేశారు

## ఆటో బోల్తా డ్రైవర్ కు తీవ్ర గాయాలు



కూడేరు, జూలై 29 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని వెంకట్రరెడ్డి కాలనీ నందు నివాసం ఉంటు నాగేంద్ర నాయక్ (30 ) ఆటోను తోలుతూ జీవనాన్ని సాగిస్తున్న కూడేరు మండల కేంద్రానికి చెందిన నాగేంద్ర నాయక్ కమ్మూరుకు బాడుగ వెళ్లి సాయంత్రం 5 గంటల 50 నిమిషాలకు కూడేరుకు తిరిగి వస్తున్న సమయంలో కమ్మూరు డొక్కలంక (వంక) సిమెంట్ రోడ్డు వద్ద అకస్మాత్తుగా ఆటో ముందర చక్రం ఊడి కిందికి పడిపోవడంతో ఆటో ను నడుపుతున్న నాగేంద్ర నాయక్ క్రిందికి పడిపోవడంతో తీవ్ర గాయాలయి. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని తీవ్రగాయలైన నాగేంద్ర నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

AP 4PG 30 07 2025 wednesday qxp_Layout 1 30-07-2025 05:51 AM Page 3








# కౌలురైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన కవులు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని

శింగనమల, జూలై 29 (అనంత ప్రభ)

కౌల రైతులకు సులభంగా గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఈరోజు కడవకల్లు గ్రామంలోని సచివాలయం వీఆర్వో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ కౌలు రైతులకు గ్రామ సభలోనే నేరుగా కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు వస్తే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంట పొలాలను పరిశీలించి చుట్టుప్రక్కల రైతులను కూడా విచారించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని మరియు వక్ఫ్ భూములు వివిధ ట్రస్టు భూములను సాగు చేసుకుంటున్నా వారికి కౌలుఅగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలని గుర్తింపు కార్డులు పొందిన ప్రతి కౌలు రైతుకు భూ య-



జమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా సాగు చేస్తున్న భూమి యొక్క దామాషా బట్టి " స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను రెండు లక్షల వరకు హామీలేని పంట రుణాలను అందించాలని, గుర్తింపు కార్డులు పొందిన భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేసి 20వేల రూపాయలు పెట్టుబడి సాయం తక్షణమే అందించాలని , ఈ పంట నమోదు కార్యక్రమంలో గుర్తింపు కార్డులు ఉన్నా లేకపోయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగులో ఉన్న వారి పంటలను నమోదు చేయాలని కౌలు రైతుల పండిస్తున్న అన్ని పంటలకు ఉచిత పంటల బీమా పథకం వర్తింపచేయాలని, ప్రకృతి విపత్తులు నష్టపోతే సంభవించి పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా పరిహారం కౌలు రైతులకు అందించాలని, దురదృష్టవశాత్తు ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు సులభంగా ఎటువంటి సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా పంచనామాను పరిగణలో తీసుకొని వారం రోజులలో ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల అధ్యక్షులు ఎన్ గోపాలకృష్ణ మండల నాయకులు బాల నరసింహుడు కౌలు రైతులు పెద్ద మునయ్య చిన్న నరసింహుడు శేషయ్య తదితరులు పాల్గొనడం జరిగింది










## వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.

వట్టివేరులో క్యూసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

### చర్మాన్ని మెరిపిస్తుంది..

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివే-రులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

### జిడ్డు చర్మం ఉంటే..

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంథుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

### చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్ల చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

### మొటిమలకు చెక్..

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

## పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.

### జీర్ణక్రియ..

పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

### ఏయే విటమిన్స్..

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.



### గుండెకి చాలా మంచిది..

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సా-యిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

### చర్మం, జుట్టుకి మంచిది..

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

### ఇమ్యూనిటీ..

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రీఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

### ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.

### బెస్ట్ సమ్మర్ డ్రింక్..

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

### జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..

### రక్తహీనత దూరం అవుతుంది..

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.

### జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

పండిన మారేడు - ఒకటి, బెల్లం - రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి - పావు టీస్పూను, జాజికాయ పొడి - పావు టీస్పూను, చల్లటి నీళ్లు -జ్యూస్‌కు సరిపడా.

ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.

AP 4PG 30 07 2025 wednesday qxp_Layout 1 30-07-2025 05:51 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com